చరిత్రలో నిలిచిపోయే పరిపాలన మాదే

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- చరిత్ర హీనులుగా మిగిలేది టీడీపీనే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి చేస్తున్నామని, మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు 10 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉండి చరిత్ర హీనుడిగా మిగిలి పోయారని ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జి.వి ఆంజనేయులు హయాంలో చెప్పుకోదగ్గ ఏఒక్క పని చేయలేక పోయారని విమర్శించారు. చంద్రబాబును చూస్తే గుర్తుకు వచ్చేది వెన్నుపోటు, కరవూ కాటకాలేనని అన్నారు.

దొంగ ఓట్ల చరిత్ర మీదే

వినుకొండ నియోజకవర్గంలో 25 వేలకు పైగా డబుల్ ఎంట్రీలు నమోదు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే జివికే దక్కుతుందన్నారు. గురప్ప నాయుడిపాలెం, కమ్మవారిపాలెం, టి.అన్నారనం, ముతరా సుపాలెం గ్రామాల్లో రిగ్గింగ్‌కు ప్పాడింది ఎవరని ప్రశ్నించారు. కనీసం ఎస్సీ కాలనీ వారిని ఓటు వేయడానికి కూడా రానివ్వకుండా రిగ్గింగ్ చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. వినుకొండ నియోజకవర్గాన్ని తమ దైన శైలిలో అభివృద్ధి చేశామని పట్టణంలో తాగునీటి పరిష్కారంతోపాటు, గుండ్లకమ్మ నదిపై వంతెనలు, కోల్డు స్టోరేజీలు, వినుకొండలో 100 పడకల ఆస్పత్రి, ఎస్టీగురుకుపాఠశాల, ముస్లిం గురుకుల పాఠశాల, ఒకలోవార్డు పాఠశాల అదనలపుగదుల నిర్మాణాలతో పాటు రామలింగేశ్వర ఘాట్‌రోడ్డు నిర్మాణం చేశామన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాలిరెడ్డి, కొచ్చెర్ల సర్పంచ్ కోపెల దేవరాజ్, స్వెనోమ్ పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యత

బొల్లాపల్లి: మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. సంక్రాంతి పండుగ సంబరాలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఆడపడుచులకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా చిరుకానుకగా సారె బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులకు అన్నింటిలో సమాన హక్కులు కలిగే విధంగా ముఖ్యమంత్రి కృషి అభినందనీయమన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో జగనన్న పాలన

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త రాజేష్‌నాయుడు


జయకుమార్‌ను అభినందిస్తున్న రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ ఈ నెల 19న విజయవాడలో సీఎం వైఎస్ జగన్ ఆవిష్కరించనున్నారు. దీనిని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన జగనన్న అభిమాని కావూరి జయకుమార్ సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల 6 నుంచి ప్రారంభించిన థ్యాంక్స్ రథయాత్ర గురువారం చిలకలూరిపేట పట్టణానికి చేరుకుంది. మల్లెల రాజేష్‌నాయుడు ఈ యాత్రకు సంఘీభావం తెలిపి జయకుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రజలకు ఏ విధమైన పరిపాలన అందాలని ఆశించారో సీఎం వైఎస్ జగన్ అదే బాటలో నడుస్తూ, ఆ మహనీయుని ఆశయాలు నెరవేరుస్తు న్నారని చెప్పారు. అంబేడ్కర్ చేసిన కృషిని భావితరాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్న ఉద్దేశంతో కోట్లాది రూపాయలతో అంబేడ్కర్ స్మృతి వనాన్ని నిర్మించారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యు డు మైలా రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పంగులూరి వెంగళరాయుడు, నలమాల సుబ్బారావు, కావూరి బుల్లి, చప్పిడి బాలస్వామి, బొంతా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావుకు డీటీగా పదోన్నతి

రొంపిచర్ల: మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కె. సుబ్బారావు డెప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు వచ్చాయి. డీటీగా తిరిగి రొంపిచర్ల తహసీల్దార్ కార్యాలయంలోనే విధులు నిర్వహించాలని ఉత్తర్వులు వచ్చాయి. పదోన్నతి పొందిన సుబ్బారావును తహసీల్దార్ అంకారావు, కార్యాలయ సిబ్బంది చంద్రశేఖర్ రావు, పలువురు వీఆర్వోలు, వీఆర్ఏలు అభినందించారు.

అందరినీ ఆదరించే ప్రభుత్వం మాది

- మూగ, చెవుడు విద్యార్థినికి సీఎం సహాయ నిధి రూ.3.30 లక్షల మంజూరు
- చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి


తల్లిదండ్రుల సమక్షంలో సాయిలిఖితకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరినీ ఆదరించే ప్రభుత్వం తమ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సాయి లిఖితకు చెవి, ముక్కు ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన రూ.3.30 లక్షల చెక్కును గురువారం తన కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తండ్రి వేసిన బాటలో ఎవరైనా నడుస్తారని, కానీ దానికి రెండు ఇంతలా అభివృద్ధి చేసి ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. పట్టణ పరిధిలో సాయిలిఖిత పుట్టకతో చెవుడు, మూగ కావటంతో ఆమె తల్లిదండ్రులు ఆపరేషన్ నిమిత్తం ఎమ్మెల్యే గోపిరెడ్డిని సంప్రదించారు. వెంటనే వారిచే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. స్పందించిన సీఎం కార్యాలయం రూ.3.30 లక్షలు మంజూరు చేసింది. బాలిక తల్లిదండ్రులు మాట్లాడుతూ తమగోడు విని ఆర్థిక సహాయం చేసిన సీఎం జగన్, ఎమ్మెల్యే గోపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.


















అభివృద్ధి పథంలో నరసరావుపేట

- రాజకీయ, విద్యా, వ్యాపారాభివృద్ధి కేంద్రం
- పల్నాడు జిల్లా కేంద్రంగా ప్రసిద్ధి


పట్టణ ఏరియల్ వ్యూ

నరసరావుపేట: సుమారు 227ఏళ్ల క్రితం అట్లూరు అనే కుగ్రామంతో ప్రారంభమై జమిందారు రాజా మల్రాజు నరసింగరాయని బహుద్దూరు పేరుపై నరసరావుపేట పట్టణం ఏర్పడింది. ప్రస్తుతం పట్టణం 14 కిలోమీటర్ల వ్యాసార్ధంతో నాలుగువైపులా విస్తరించి 38 వార్డుల పరిధిలో 33వేలకు పైగా గృహాల్లో 1.40 లక్షలమంది జనాభా నివాసం ఉంటున్నారు. 1997లో పట్టణ ద్విశతాబ్ది ఉత్సవాలను కూడా నిర్వహించుకోవటం జరిగింది. పట్టణంలో పురపాలక సంఘం ఏర్పడి 2015 నాటికి వందేళ్లు పూర్తిచేసుకొని నేటికి 109 సంవత్సరంలో అడుగిడింది. 1915లో పురపాలకసంఘంగా ఏర్పడిన పట్టణం 1980లో ఫస్ట్‌గ్రేడు పురపాలక సంఘం ఎదిగింది. కాలానుగుణంగా పల్నాడు రోడ్డు, స్టేషన్‌రోడ్డు, సత్తెనపల్లి, వినుకొండ, గుంటూరు రోడ్లు, కోటప్పకొండరోడ్లలో సెంట్రల్ డివైడర్లు, లైటింగ్ ఏర్పాటుతో విద్యుత్ శోభను సంతరించుకుంది. పట్టణం రాజకీయంగాను, విద్యాకేంద్రంగా, వ్యాపారం కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతూ 2022 నాటికి పల్నాడు జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకుంది. పట్టణంలో జేఎన్‌టీయు ఇంజనీరింగ్ కళాశాలతో పాటు పలు ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ, డిగ్రీ, ఇంటర్ కళాశాలలతో వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాయి. అలాగే ప్రభుత్వం, ప్రైవేటు కార్పొరేట్ యాజమాన్యాల ఆధ్వర్యంలో వేలాదిమంది పిల్లలకు కాన్వెంట్లు, పాఠశాలలు విద్యాబోధన అందజేస్తున్నాయి. 1960లో ఏర్పాటైన ఎస్ఎస్ఎన్ కళాశాల గత 64 ఏళ్లగా రాయలసీమ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాలోని వేలాదిమంది విద్యార్థులకు ఇంటర్, డిగ్రీలలో చదువులు నేర్పింది. పట్టణంలో ఆరేళ్ల క్రితం ప్రతిష్టాత్మకమైన జేఎన్‌టీయూ కళాశాల ఏర్పాటైంది. అలాగే లింగంగుంట్ల కాలనీలో 200పడకల హాస్పిటల్ ఏర్పాటై ప్రతిరోజూ వందలాదిమందికి ఆరోగ్య సమస్యలు తీరుస్తోంది. అక్కడే జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయాలు, పట్టణం మొత్తం పలు విభాగాలకు చెందిన జిల్లా కార్యాలయాలు ఏర్పాటై జిల్లా కేంద్ర శోభను కలిగిస్తున్నాయి. పట్టణానికి నాలుగువైపులా విశాలమైన రోడ్లు ప్రజల రాకపోకలకు అనువుగా ఏర్పాటై పట్టణాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిల సారథ్యంలో పట్టణంలో శాంతి భద్రతలు నెలకొని విద్యా, వ్యాపార రంగాల్లో నరసరావుపేట పట్టణం దూసుకెళుతోంది.

కోడి పందేలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తాం

శావల్యాపురం: జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు సంక్రాంతి పర్వదినం సందర్భంగా కోడిపందేలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ పేకాట, బెల్ట్ షాపులు, తదితర అసాంఘిక కార్యాకలాపాలపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలు తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. వినుకొండ రూరల్ బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం, నూజెండ్ల మండలాల పరిధిలో ఇరుపార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రజాప్రతినిధులపై బైండ్‌వర్ కేసులు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పర్వదినం శుభాకాంక్షలు ముందుస్తుగా తెలిపి అందరు సంతోషకరమైన వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలన్నారు. ఆయనతో పాటు ఎస్సై టి.తిరుపతిరావు ఉన్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సురేంద్రబాబు గురువారం తెలిపారు. బాబాపేట రైల్వే గేటు వద్ద బుధవారం రాత్రి తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనంపై అక్రమంగా మద్యం తరలిస్తూ వినోద్ పట్టుబడ్డాడన్నారు. బస్టాండ్ వద్ద ప్రభుత్వ మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తుండగా పట్టుబడినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.



వరిగడ్డి దగ్ధం

ఈపూరు : వరిగడ్డి వామి ట్రాక్టర్ దగ్ధమైన సంఘటన మండలంలోని పెదకొండాయపాలెం గ్రామంలో గురువారం జరిగింది. బొగ్గరం వైపు నుంచి వరిగడ్డి లోడుతో వస్తున్న ట్రాక్టర్ పెదకొండాయపాలెం వచ్చేసరికి విద్యుత్ వైర్లు తగిలి షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు లేచి వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నాదెండ్ల: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు. ఎంపీపీ తలతోటి రాణి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.



వినుకొండలో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలి


సత్యప్రభాకర్‌రావుకు మెమోరాండం అందజేస్తున్న నాయకులు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలంటూ వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి, కార్యదర్శి హనుమంతరావు, ఏజీపీ ఎం.ఎన్.ప్రసాద్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కె. చెన్నకేశవరెడ్డి, న్యాయవాది మహమ్మద్ సయ్యద్ ఖాశీంలు లా సెక్రటరీ జి.సత్య ప్రభాకర్‌రావును సెక్రటేరియేట్‌లో కలిసి మెమోరాండం అందజేశారు. అలాగే ఈ విషయమై ప్రభుత్వం వైపు నుండి స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అడిషనల్ కోర్టు ఆవశ్యకత, ఏర్పాటు గురించి ఇచ్చిన లేఖను కూడా ఇవ్వడం జరిగిందని అసోసియేషన్ నాయకులు తెలిపారు. అదనపు కోర్టు ఏర్పాటులో పూర్తి సహాయసహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలియజేసినట్లు వారు వివరించారు.







